# తులసమ్మ చిత్రపటానికి నివాళులర్పించిన సజ్జల




**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):**
మున్సిపల్ చైర్మన్ వాకమళ్ల రాజగోపాల్‌రెడ్డి తల్లి తులసమ్మ ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న వైఎస్సార్ సీపీ మాజీ ప్రభుత్వ సలహాదారులు సజ్జల రామక్రిష్ణారెడ్డి, మాజీ స్కిల్ డెవలప్‌మెంటు చైర్మన్ చల్లా మదుసూధన్‌రెడ్డి లతో పాటు పలువురు నాయకులు శుక్రవారం మున్సిపల్ చైర్మన్ రాజ గోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాకమళ్ల తులసమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి తల్లి అకాల మరణం చాలా బాదాకరమన్నారు. ఆమె పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పట్టణంలోని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమై పార్టీ పరిస్థితులపై సమీక్షించారు. అలాగే ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి అవి పరిష్కారమయ్యేలా తమవంతు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు సింగసాని గురుమోహన్, ప్రభాకర్‌రెడ్డి, పెద్ద పోలిరెడ్డి, సుందర రామిరెడ్డి, గానుగపెంట రమేష్‌బాబు, పుత్తా శ్రీరాములు, యద్దారెడ్డి, దుద్దుకూరు సత్యం, మౌలాలి, షఫి, సంటెయ్య, చెన్నయ్య, కాంట్రాక్టర్ సుబ్బారెడ్డి, తోట నాగేశ్వరరావు, కౌన్సిలర్ హసన్, మల్లేశ్వర్‌రెడ్డి, సానపురెడ్డి రామచంద్రారెడ్డి, వీర నారాయణరెడ్డి, సింగసాశి శివయ్య, చరణ్, పవన్‌తో పాటు పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, రాజగోపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు వాకమళ్ల నారాయణరెడ్డి (బాబు)తోపాటు వారి కుటుం సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం విఫలం



**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**
కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను అందించడంలో విఫలం చెందిందని వైసిపి పంచాయతీ రాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి విమర్శించారు. సీమలో ఉన్న కంపెనీలు అమరావతికి తరలిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం కడప వైసీపీ కార్యాలయంలో విలేకరులతో వెన్నపూస రవీంద్ర రెడ్డి మాట్లాడుతూ కర్నూల్ లోని 48 ట్రిబినల్లు, ఏసీబీ కోర్టు, లోయక్త అమరావతి తరలిస్తున్నారు. కడపలో ఉన్న ఎం ఎస్ ఎం ఈ ట్రైనింగ్ సెంటర్, ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని తరలించారన్నారు. కేంద్రం నుంచి తీసుకురావాల్సింది పోయి ఉన్న వాటిని కూడా తరలిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ పిట్టు బాలయ్య, ఎంపీపీ సంఘం అధ్యక్షులు రఘునాథరెడ్డి (దేవుడు) జెడ్పిటిసిలు వెంకట సుబ్బయ్య, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

## శరవేగంగా సోక్ పిట్ల నిర్మాణాలు

**తంబళ్లపల్లె ఫిబ్రవరి 14 ప్రభాతవార్త ః**



రాష్ట్ర కమిషనర్, జిల్లా పీడి ఆదేశాల మేరకు తంబళ్లపల్లె మండలంలో సోక్ పిట్ల నిర్మాణాలలో గిన్నిస్ రికార్డు సృష్టించాలనే లక్ష్యంతో మండలంలో సోక్ పిట్ల నిర్మాణాలు ఊపందుకున్నాయి. శుక్రవారం ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి, ఏపీవో అంజనప్పల సూచనలతో ఈసీ రామన్న, టెక్నికల్ అసిస్టెంట్లు శంకర, శేఖరమ్మ , వెంకటరమణ, నాగార్జునలు మండలంలో సుడిగాలి పర్యటన చేసి పంచాయతీల పరిధిలోని క్షేత్ర సహాయకుల చొరవతో ప్రజల్లో సోక్ పిట్ల ప్రయోజనాన్ని వివరించి నిర్మాణానికి వారిని ఉత్తేజపరిచారు. భవిష్యత్తులో ప్రతి నీటి బొట్టును వృధా కాకుండా నిక్షిప్తం చేయడమే లక్ష్యంగా సోక్పెట్ల నిర్మాణాలు జరుగుతున్నాయని అదేవిధంగా కమ్యూనిటీ సోక్ పిట్ల నిర్మాణాలపై దృష్టి సారించినట్లు అధికారులు తెలిపారు.

## ప్రతి ఒక్కరూ కంటి చూపును కాపాడుకోవాలి



**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
ప్రతి ఒక్కరూ కంటి చూపులు కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందని డిప్యూటీ డిఎంహెచ్వో శివప్రసాద్ రెడ్డి అన్నారు. శుక్రవారం జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగంగా స్థానిక వైఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ నందు విద్యార్థినులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి కంటి అద్దాలు అందజేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న డిప్యూటీ డిఎంహెచ్ఓ శివప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ కంటి చూపు కాపాడుకోవాల్సిన అవసరం వుందన్నారు. కంటి చూపు విటమిన్ ఏ ద్వారా సంరక్షించుకోవచ్చుని, విటమిన్ ఏ అధికంగా గుడ్డు, కూరగాయలు, బొప్పాయి, క్యారెట్, చేపలు, ఆకుకూరల ద్వారా లభిస్తుందని వివరించారు. కావున వీటిని ఆహారంలో చేర్చుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి డాక్టర్ హిమబిందు మాట్లాడుతూ టివి స్మార్ట్ ఫోన్ చూడటం తగ్గించాలని వివరించారు. ఆప్తాల్మిక్ ఆఫీసర్ కెజె రఘురామిరెడ్డి మాట్లాడుతూ చిన్న పిల్లల్లో దృష్టి లోప సమస్యలు గుర్తించామని, దృష్టి లోపం వున్న చిన్నారులు తప్పనిసరిగా కంటి అద్దాలు వాడాలని, లేని పక్షంలో సమస్య మరింత పెరిగే అవకాశం ఉందని వివరించారు. ప్రభుత్వం డొక్కా సీతమ్మ మద్యాహ్న భోజనం లో వారంలో 5 రోజుల పాటు కోడిగుడ్డు అందించడం సంతోషకరమన్నారు. ప్రభుత్వం త్వరలోనే ఆప్తాల్మిక్ ఆఫీసర్ల నియామకం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరు అర్బన్ హెల్త్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వైఎస్ మున్సిపల్ గర్ల్స్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు నాగార్జున రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## పదవులకు వన్నెతెచ్చిన నాయకుడు దామోదరం సంజీవయ్య

**ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :**
పదవులకు వన్నెతెచ్చిన నాయకుడు దామోదరం సంజీవయ్య అని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఒంటేరు శ్రీనివాసులు రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక శ్రీరాముల పేటలోని ఉపాధ్యాయ సేవా కేంద్రంలో దామోదరం సంజీవయ్య 193వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. మొదట ఆయన చిత్రపటానికి ఒంటేరు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దామోదరం సంజీవయ్య ఆంధ్రప్రదేశ్ రెండవ ముఖ్యమంత్రిగా 38 ఏళ్ళ వయసులోనే పదవి చేపట్టారని, నిరుపేద కుటుంబంలో జన్మించిన సంజీవయ్య అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని ఎన్నో ఉన్నతమైన పదవులను చేపట్టారని కొనియాడారు. వితంతువులకు, వృద్ధులకు పెన్షన్ ప్రవేశపెట్టడం, ఆంధ్రప్రదేశ్ లలిత కళా అకాడమీని స్థాపించడం, ప్రాజెక్టులు నిర్మాణం వంటి ప్రజా ప్రయోజనకర పనులు చేశారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఉన్నత పదవులు నిర్వహించారన్నారు. ఈ కార్యక్రమంలో భాగవతార్ ఎడవల్లి రమణయ్య, ఉపాధ్యాయులు షేక్షావల్లి తదితరులు పాల్గొన్నారు.



## మార్చి చివరిలోగా పూర్తి చేయాలి

**పీలేరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
2020 నుంచి 2023 మధ్యకాలంలో పిఎంఎవై పథకంలో మంజూరైన గృహాలను మార్చి నెలాఖరులోగా పూర్తి చేసుకోవాలని గృహ నిర్మాణ శాఖ డిప్యూటీ ఈఈ కె. రమణయ్య తెలిపారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పిఎంఎవై పథకం ద్వారా మంజూరైన గృహ లబ్ధిదారులకు రూ.1,80,000లు వంతున నిధులు కేటాయించిందని అన్నారు. ఇప్పటికీ ఇంటి నిర్మాణాలు పూర్తి చేసుకోని షెడ్యూలు కులాల లబ్ధిదారులకు గతంలో కేటాయించిన రూ.1.80 లక్షలకు తోడు అదనంగా మరో రూ.50 వేలు, షెడ్యూల్డ్ తెగల లబ్ధిదారులకు రూ. 75,000 వంతున అదనపు నిధులను కేటాయిస్తోందని ఆయన చెప్పారు. లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ఇంటి నిర్మాణం పనులను పూర్తి చేసుకోవాలని తెలియజేశారు.

## భూగర్భ జలాలతో కరువును తరిమెద్దాం

**సుండుపల్లె, పిబ్రవరి14, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎంతో ప్రతిష్టాత్మకంగా భూగర్భ జలాల అభివృద్ధి కోసం వాటర్ షెడ్ పనులను చేపట్టడం జరుగుతోందని డ్వామా పిడి వెంకటరత్నం తెలిపారు. శుక్రవారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాటర్ షెడ్ యాత్ర కార్యక్రమంలో భాగంగా రైతులకు, విద్యార్థులకు, ప్రజలకు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ షెడ్ పనుల్లో భాగంగా మట్టి కట్టలు నిర్మించడం వలన భూమిలో తీగమా శాతం పెరిగి భూగర్భ జలాలు పెరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వాటర్ షెడ్ ఏపీడి నరసయ్య, ప్రాజెక్ట్ ఆఫీసర్ అశోక్ రెడ్డి, ఏపీఓ మాలిక్ భాష, తెదేపా నాయకులు శివరామిరెడ్డి, మండల ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరామ్ నాయుడు, భాజపా అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్, వాటర్ షెడ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టించుకోని పంచాయతీ సెక్రటరీలు

**కె.వి పల్లి ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
పీలేరు మండలంలోని 15 పంచాయతీల్లో పనిచేస్తున్న పంచాయతీ సెక్రటరీలు ప్రజలు తమ వీధుల్లో వీధి దీపాలు వెలగడం లేదని అభ్యర్థించినా పంచాయతీ సెక్రటరీలు నిమ్మకు నీరు ఎత్తినట్లు స్పందించకపోవడం శోచనీయమని అన్నమయ్య జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు బోధి షావలి అన్నారు. ప్రధానంగా బోడుమల్లి వారి పల్లి పంచాయతీ సెక్రెటరీ హరి ప్రసాద్ గత పది రోజులుగా పంచాయతీలో వీధి దీపాలు వెలగడం లేదని ప్రజలు కోరిన స్పందించడం లేదు. ఇప్పటికైనా సంబంధిత పై అధికారులు స్పందించి పీలేరు మండలంలోని అన్ని పంచాయతీల్లో వెలగని వీధి దీపాలను గుర్తించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు భోదిషావలి ఈ సందర్భంగా కోరారు.

## తపాలా శాఖ ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తాం



**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త**
తపాలా శాఖ ప్రైవేటీకరణ నిర్ణయం సరికాదని ఎఫ్.ఎన్.పి.ఓ సర్కిల్ సెక్రటరీ డేవిడ్ రాజు తెలిపారు. శుక్రవారం స్థానిక మున్సిపల్ కార్యాలయం సమీపంలోని ప్రొద్దుటూరు హెడ్ పోస్టు ఆఫీస్ గేట్ దగ్గర జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల తపాలా శాఖలో జరుగుతున్న పరిణామాలు చూస్తూ ఉంటే తపాలాశాఖను ప్రైవేట్ పరం (కార్పొరేట్) చేయటానికి సర్వము సిద్ధం చేస్తున్నారని అర్థమవుతుందని, ఇందుకు వ్యతిరేఖం గా పోస్టల్ ఎంప్లాయిస్ అన్ని యూనియన్ లు కలిసి ఒక జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ గా ఏర్పడ్డాయని వివరించారు. అలాగే పోస్ట్ ఆఫీస్ ని కాపాడుకోవటానికి అహర్నిశలు పోరాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. అలానే ఫిబ్రవరి 18 వతేది నుండి 20 వరకు నల్ల బ్యాడ్జీ లు పెట్టుకుని నిరసన తెలియ చేస్తామని తెలిపారు. అలానే ఐడిసి/ఎన్.డి.సి/సిడిసి లు అని పెట్టి పోస్ట్ మ్యాన్ లని అందరిని డిపార్ట్మెంట్ కి దూరంగా ఉంచాలన్న ఆలోచన దుర్మార్గమని తెలిపారు. ఇదే విధంగా కేంద్రప్రభుత్వ చర్యలు ఉంటే వచ్చే నెల మార్చి 18 వ తేదీ నుండి నిరవధిక సమ్మెకు వెళ్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూల్ రీజియన్ పోస్టుమాన్ ఎంటీఎస్ గురు శంకర్, డివిజనల్ ప్రెసిడెంట్ జిలానీ బాషా, పోస్ట్మాన్ అండ్ ఎంటిఎస్ సెక్రటరీ జయన్న, చిన్న బాబు మరియు తపాలశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదం ఒకరు మృతి

**రామాపురం: ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**
కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదాలోని బండపల్లె బస్టాప్ వద్ద స్కూటీలో శుక్రవారం తెల్లవారుజామున రోడ్డు దాటుతూ ఉండగా రాచుటి వైపు నుంచి కారు స్కూటీ ఢీకొంది ఈ ప్రమాదంలో దగ్గుబాటి పెద్ద రెడ్డయ్య (67) రుచి ఆయన భార్య కు కుడికాలు విరిగిందని అని ఎస్ఐ వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు పోలిసుల కథన మేరకు వివరాలు ఇలా వున్నాయి. రామపురం మండలం కుమ్మరపల్లె పల్లెకు చెందిన దగ్గుపాటి పెద్ద రెడ్డయ్య తన భార్య బండపల్లికి వెళ్లి తిరిగి ఇంటికి రోడ్డు దాటుతూ ఉండగా రాయచోటి వైపు నుంచి కడప వైపు వెళ్తున్న కారు ఢీకొంది ఈ సంఘటనలో దగ్గుపాటి వెంకటేశ్వర్లు పెద్ద రెడ్డికు తీవ్ర గాయాలు అయ్యాయి తన భార్యకు కాలు విరిగింది. సంఘటన స్థలానికి రామాపురం పోలీసులు చేరుకొని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ పెద్ద రెడ్డయ్య మృతి చెందాడు. ఆయన భార్యకు మెరుగైన వైద్యం కోసం కడప రిమ్స్ తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట సుధాకర్ రెడ్డి తెలిపారు..

## అధ్యక్ష ఎన్నికపై ఎస్పీకి ఫిర్యాదు

**కడప కార్పొరేషన్ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త:**
కమ్మ సంక్షేమ సంఘం నూతన జిల్లా కార్యవర్గాల ప్రమాణ స్వీకారాలు ఈ నెల 15, 16 తేదీలలో రెండు వర్గాల వారు చేస్తున్నారని అధ్యక్షులు దొడ్డపనేని చంద్రశేఖర్ నాయుడు తెలిపారు. సభ్యులుగా ఉన్నవారు నాకు లీగల్ నోటీసు పంపించారని, ఈ విషయాన్ని జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువెళ్లామని తెలిపారు. శుక్రవారం మాట్లాడుతూ రెండు సంఘాలు తమ వారేనని, శాంతియుత వాతావరణంలో నిర్వహించుకోవాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఐక్యంగా కలిసిమెలిసి ఉండాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని మూడు వేల మంది సభ్యులు ఆకాంక్ష మేరకు నడుచుకుంటామన్నారు.

## చౌకబియ్యంలో సన్న బియ్యం సరఫరా చేయాలి

**ప్రొద్దుటూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త**



రాష్ట్రంలోని పేద ప్రజల కోసం చౌక దుకాణాలకు సన్న బియ్యం సరఫరా చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ నియోజకవర్గ ఇన్చార్జి పి.ఎం.డి. నజీర్ తెలిపారు. శుక్రవారం ఆయన తన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రస్తుతం అందిస్తున్న చౌకబియ్యంలో దాదాపు 60 శాతం మంది ప్రజలు డీలర్లకు గానీ, మరో వ్యాపారులకు గానీ విక్రయిస్తున్నారని, దీని వలన చౌకబియ్యాన్ని వ్యాపారులు పాలిష్ చేసి తిరిగి విక్రయిస్తున్నారని వివరించారు. కేవలం అవి దొడ్డు బియ్యం కావడం వలనే ఈ రకంగా చేస్తున్నారని కావున ప్రభుత్వాలు గమనించి దొడ్డు బియ్యం స్థానంలో 3 కేజీల చౌకబియ్యాన్ని తెలంగాణ రాష్ట్ర తరహాలో అందించి చౌకబియ్యం ప్రక్క దారి పట్టకుండా చూడాలని కోరారు. ఈ విధంగా ప్రభుత్వం మార్చి అందించే వరకు ప్రజలు వ్యాపారులకు ఆ బియ్యం విక్రయించకుండా ఎవరైనా పేదలకు గానీ వృద్ధాశ్రమాలకు గాని అందించాలని తెలిపారు.

## హై స్కూల్ ప్లస్ వ్యవస్థ రద్దుపై అపోహలు నమ్మవద్దు



**పులివెందుల, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
హై స్కూల్ ప్లస్ వ్యవస్థను ఎవరూ రద్దు చేయలేదని, మీడియాలో వచ్చే కథనాలను ఎవరూ నమ్మవద్దని పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి తెలిపారు. పులివెందులలో శుక్రవారం ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డిని పిజిటి స్టేట్ కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు, కడప జిల్లా పిజిటి అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆవుల వెంకట్ కలిశారు. హై స్కూల్ ప్లస్ మరియు పిజిటి సమస్యలపై చర్చించి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హై స్కూల్ ప్లస్ వ్యవస్థను ఎవరూ రద్దు చేయలేదని, మీడియాలో వచ్చే కథనాలను మీరు నమ్మవద్దని ఆయన తెలిపారు. ఉపాధ్యాయుల సంక్షేమమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఉపాధ్యాయుల సమ స్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పీజీటీ అసోసియేషన్ స్టేట్ కన్వీనర్ చెరుకూరు శ్రీనివాసులు, పిజిటి జిల్లా అసోసియేషన్ ప్రెసిడెంట్ ఆవుల వెంకట్, ప్రధాన కార్యదర్శి కె.సురేష్ కుమార్ రెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు అవ్వారి రమేష్, జిల్లా ఉపాధ్యక్షులు గురునాథ్ రెడ్డి, రామ గంగిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఏ సమస్యనైనా మనోధైర్యంతో ఎదుర్కోవాలి



**పులివెందుల రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :**
విద్యార్థిని, విద్యార్థులు, యువతులు చిన్న చిన్న సమస్యలకు పరిష్కారమే లేదన్నట్టుగా భావించి మానసిక ఆందోళనకు గురై ఆత్మహత్యలకు పాల్పడడం సరికాదని వై.ఎస్.ఆర్.సీ.పీ. విద్యార్థి విభాగం నాయకులు రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డి లు అన్నారు. శుక్రవారం పులివెందులలోని చైతన్య జూనియర్ కాలేజీ లో విద్యార్థులకు మనో ధైర్యం నింపడం కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామ్ లక్ష్మణ్ రెడ్డి, రాఘవేందర్ రెడ్డిలు మాట్లాడుతూ మానసిక సమస్యలకు పరిష్కారం ఉంటుందని ఎవరూ కూడా ఒత్తిళ్లకు లోనై తమ నిండు జీవితాలను బలి చేసుకోవాల్సిన అవసరం లేదని వారు స్పష్టం చేశారు. మానసిక ఒత్తిళ్లను తగ్గించుకోవడానికి , జ్ఞాపకశక్తిని పెంపొందించుకోవడానికి మార్గాలను సూచించారు. రోజువారి కార్యక్రమాలు, కళాశాలలో పరీక్షలకు సిద్ధం కావడం చదివినది గుర్తు లేకపోవడం ఎవరైనా అవమానకరంగా గేలిచేసినా ఆత్మహత్యనే శరణ్యం అని భావించడం సరికాదని అన్నారు తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకునేందుకు ఎన్నో అవకాశాలు ఉంటాయన్నారు. యోగ, ధ్యానంతో మానసికంగా ఒత్తిళ్లను, ఎలాంటి ఇబ్బందులనైనా జయించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం నాయకులు పాల్గొన్నారు.

## పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలి



**దువ్వూరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :**
రైతులు క్రమం తప్పకుండా పంట రుణాలు రెన్యువల్ చేసుకోవాలని తద్వారా వడ్డీ రాయితీ పొందాలని అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంత్ కుమార్ సార్ అన్నారు. శుక్రవారం ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు దువ్వూరు శాఖను సందర్శించిన అసిస్టెంట్ జనరల్ మేనేజర్ సుశాంతకుమార్ స్వారో మాట్లాడుతూ దువ్వూర్ శాఖ మొత్తం వ్యాపారం 86 కోట్లని, ఇందులో 33 కోట్ల డిపాజిట్లు,53 కోట్లు అడ్వాన్స్‌లు ఉన్నాయన్నారు.రైతులు క్రమం తప్పకుండా పంట రుణాలు రెన్యూవల్ చేసుకోవాలని, బ్యాంక్ లో డిపాజిట్లు చేసుకోవాలని, అలాగే ఓబీ ఎంఎంఎస్ సైట్లో సబ్సిడీ రుణాలు వర్తింపజేయాలన్నారు. సకాలంలో పునరుద్ధరణ చేసుకుంటే ప్రభుత్వ నుంచీ వడ్డీ రాయితీ వస్తుందని, ఈ సౌకర్య అందరు వినయోగించుకోవాలని మాట్లాడతారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రమణ, అసిస్టెంట్ మేనేజర్, అమూల్య, ఫీల్డ్ ఆఫీసర్ ప్రియాంక,క్యాషియర్ మేరీ విశాలి, సబ్‌స్టాఫ్ కిషోర్, పీరా, ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు

## బీసీ బాలుర వసతి గృహాన్ని ఆకస్మిక తనిఖీ

**సిద్దవటం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
మండలంలోని మాధవరం-1 గ్రామం, పార్వతీపురం బీసీ బాలుర వసతి గృహాన్ని శనివారం సాయంత్రం బీసీ వెల్ఫేర్ అసిస్టెంట్ అధికారిని జ్యోతి ఆకస్మిక తనిఖీ చేపట్టి పలు రికార్డులు సిబ్బంది వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు పరీక్షలలో ఉత్తీర్ణత శాతం సాధించే విధంగా చర్యలు చేపట్టాలని సాయంత్రం వేళల్లో విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం స్నాక్స్ నాణ్యత లోపం లేకుండా అందించాలని విద్యార్థులు వారి సొంత గ్రామాలకు వెళ్లాలంటే వారి తల్లిదండ్రుల పర్యవేక్షణలో పంపించాలని విధుల పట్ల సిబ్బంది అలసత్వం చేస్తే చర్యలు తప్పవని ఆమె అన్నారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ రాజు నాయక్, సిబ్బంది పాల్గొన్నారు.



## సెమిస్టర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ చూపిన నాగభూషణం కళాశాల విద్యార్థులు



**బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 14 , ప్రభాత వార్త**
పట్టణంలోని నాగభూషణం కళాశాల విద్యార్థులు సెమిస్టర్ ఫలితాలలో ప్రతిభ చూపి మొదటి స్థానంలో నిలిచినట్లు కళాశాల పరిపాలనాధికారి రాచపూడి సాయికృష్ణ తెలిపారు. మొత్తం 13 గ్రూపులకు గాను12 గ్రూపుల్లో యూనివర్సిటీ ఫస్ట్ లో నిలిచిందన్నారు. అన్ని గ్రూపుల నుండి మొదటి సెమిస్టర్ లో 11 మంది విద్యార్థులు10 కి 10 పాయింట్లు సాధించినందుకు తమకెంతో సంతోషంగా ఉందన్నారు. దాదాపు 50 మంది కి పైగా విద్యార్థులు9.0 పైన ఎస్.జి.పి.ఏ. సాధించారన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను అభినందించారు. బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ మొదటి , సెమిస్టర్ లో 10 కి 10, బి సి ఎ మొదటి , మూడవ సెమిస్టర్ లో9.5, బీకాం మొదటి, మూడవ సెమిస్టర్ లో9.5, ఒకేషనల్ డైరీ సైన్స్ మొదటి సెమిస్టర్ లో10 పాయింట్లు సాధించడంతో కళాశాల టౌన్ ఫస్ట్ లో నిలిచిందని ఆయన అన్నారు. మంచి మార్కులు సాధించి కళాశాలని ఉన్నత స్థానంలో ఉంచినందుకు ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు బాల ఓబులేసు, అశోక్, లక్ష్మీదేవి, రాధా, షాహినా, రామసుధ తదితరులు విద్యార్థులను అభినందించారు.

## మంచినీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు

**కలికిరి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:**
మండలంలోని 14 పంచాయతీలలో మంచినీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యల్లో భాగంగా ప్రజా ప్రతినిధులను పంచాయతీ అధికారులను అప్రమత్తం చేస్తూ ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు కలికిరి మండలం ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం కలికిరి మేజర్ పంచాయతీ కార్యాలయంలో సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఏఈ వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఎక్కడైనా మంచినీటి సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే ముందస్తు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పంచాయతీలలో డ్రైనేజీ కాలువల నుంచి బయట ప్రవహించే మురుగు నీరు పోయేలా రూఫ్ వాటర్ నిర్మాణాలు ఇంకడ్ అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు చర్యలు చేపడుతున్నట్లు ఏఈ పేర్కొన్నారు. మండలంలోని పంచాయతీలలో ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీల్లో పర్యటించి గ్రామాల నుంచి డ్రైనేజీ కాలువల ద్వారా మురుగు నీరు బయటకు వెళ్లే ప్రదేశాలు గుర్తించి అక్కడ రూఫ్ వాటర్ సంబంధించి నిర్మాణాలు చేపట్టేలా ఇంజినీరింగ్ అసిస్టెంట్లు ఎంపిక చేయాలని ఏఈ ఆదేశించారు. ఎక్కడైనా మంచినీటి సమస్యలుంటే తమ దృష్టికి తెస్తే పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఏఈ తెలిపారు. కలికిరి మేజర్ పంచాయతీ ఈవో అశోక్, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## శివానగర్‌లో రోడ్ల ఆక్రమణ

**బద్వేలు , ఫిబ్రవరి 14 , ప్రభాతవార్త :**



పట్టణంలోని వార్డులలో ఉన్న రోడ్ల ఆక్రమణ జరుగుతుండడంతో ఏదైనా ప్రమాదం సంభవించినపుడు అంబులెన్స్, అగ్నిమాపక వాహనాలు రావడమే కష్టతరంగా మారుతున్నాయి. సచివాలయ వ్యవస్థ వచ్చిన తర్వాత ఆ ఏరియా పరిధిలో ఏమి జరిగినా ఆ సిబ్బంది వెంటనే సమాచారాన్ని తెలుసుకుని అధికారులకు తెలియజేస్తారు. కానీ ఇప్పుడు సచివాలయ సిబ్బంది కార్యాలయం వదిలి బయటకు రావడంలేదు. వార్డులో ఏమి జరిగినా మాకు తెలియదన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. మున్సిపాలిటీలోని శివానగర్‌లో రోడ్లు ఆక్రమించి నిర్మాణాలు చేపడుతున్నా పట్టించుకునే నాథుడే లేడు. నిర్మాణాలు జరుగుతున్న సమయంలో ఇంటి యజమానికి ఉన్న హక్కుకంటే ప్రభుత్వ స్థలంలో ముందు భాగంలోకి రావడం వలన ఉన్న 10 అడుగుల రోడ్డు కూడా కుదించుకుపోయి 5 అడుగులకు చేరుతున్నాయి.రోడ్డుకు ఇరువైపునా నిర్మాణం చేపట్టే వారు ఇంటి లోపలికి తాపలు పెట్టుకోకుండా కాంపౌండ్, పూలచెట్లు ఇలా పలు రకాలుగా ఆక్రమించుకుని నిర్మాణాలు చేపట్టడం వలన ద్విచక్ర వాహనాలు వెళ్లాలంటేనే ఇబ్బందిగా మారింది.ఇలాంటి సమయంలో ఆ ప్రాంతంలో ఏదైనా అనుకోని అగ్నిప్రమాదాలు జరిగితే వాహనం వెళ్లాలంటే ఎలా వెళుతాయో తెలియని పరిస్థితి. దీనికితోడు అంబులెన్స్ వెళ్లాలన్నా కష్టతరంగా మారింది. ఇంటిముందు నిర్మాణాలు జరిగిన తర్వాత ఆ ఇంటి యజమాని ద్విచక్రవాహనాలు రోడ్డుపై పెడితే ఇక వెళ్లేందుకు రోడ్డు కూడా కనపడదు. ఇంతజరుగుతున్నా సచివాలయ సిబ్బంది అటు తొంగిచూసిన పాపాన పోలేదు. శివానగర్ రామాలయం వీధిలో రోడ్లకు అడ్డంగా నిర్మాణాలు జరుగుతున్నాయని సచివాలయ సిబ్బందికి అక్కడి ప్రజలు తెలిపినా పట్టి పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అలాగే ఆ ప్రాంతమంతా రోడ్లన్ని ఆక్రమించుకుని డ్రైనేజీపై నిర్మాణాలు చేపట్టడం వలన ఇబ్బందికరంగా మారింది. మున్సిపాలిటీ అధికారులు మాత్రం ఎలాంటి సమస్య ఉన్నా తక్షణమే పరిష్కరిస్తామని చెప్పడం మాటలకే పరిమితమవుతున్నాయి తప్ప వార్డులలోకెళితే ఎన్ని సమస్యలు ఉత్పన్నమవుతున్నాయో చెప్పడం కష్టతరం. మున్సిపాలిటీలోని 35 వార్డులలో ఇలాంటి పరిస్తితే తలెత్తుతుంది. ఇప్పటికైనా జాగ్రత్త పడకపోతే రోడ్లన్ని ఆక్రమణకు గురై భవిష్యత్తులో ఎలాంటి వాహనం ఆ వార్డులలోకెళ్లడమే కష్టతరంగా మారుతుంది.

## నీటి సంరక్షణ అందరి బాధ్యత

**గాలివీడు, ఫిబ్రవరి 14(ప్రభాతవార్త):**
నీటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వాటర్‌షెడ్ ప్రాజెక్టు ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న వాటర్‌షెడ్ అవగాహన యాత్ర ప్రారంభ కార్యక్రమం మండల పరిధిలోని గుండ్లచెరువు గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వాటర్‌షెడ్ ఆఫీసర్ వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాబోయే తరాల వారికి సురక్షిత మంచినీటిని అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, మొక్కలు నాటి, ఇంకుడు గుంతల ద్వారా భూమిలోకి నీటిని ఇంకించే పద్ధతిని అలవాటు చేసుకోవాలన్నారు. గాలివీడు మండలంలో గ్రామాలుగుండ్లచెరువు, గోపనపల్లి, సీసీ పల్లెల్లో వాటర్‌షెడ్ ప్రాజెక్టుల ద్వారా పనులు జరుగుతున్నాయన్నారు. పొలాల్లో ఇంకుడు గుంతలు, చెక్‌డ్యామ్‌లు, పొలాల చుట్టూ బౌండ్రీ ట్రెన్చెస్, కందకాలను తీసుకొని నీటిని ఇంకించుకుంటే భావితరాలకు ఉపయోగపడుతుందన్నారు. ఇప్పటికే జిల్లా యంత్రాంగం రూపొందించిన విజన్ డాక్యుమెంట్లలో కూడా నీటి సంరక్షణకు అదిక ప్రాధాన్యం ఇచ్చినట్లు తెలిపారు. ఈ గ్రామాల్ని ఆదర్శంగా తీసుకొని నీటిసంరక్షణకు ప్రతి ఒక్కరూ పూనుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, విజయ దుర్గాదేవి ఆలయంలో మొక్కలు నాటి శ్రమదానం చేశారు. అనంతరం స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. నీటిసంరక్షణపై విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో విజేతలైన వారికి ప్రశంసాపత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు సిబ్బందితో పాటు పూలికుంట సర్పంచ్ పార్థసారథిరెడ్డి, మాజీ సర్పంచులు విజయభాస్కర్‌రెడ్డి, టీడీపీ నాయకులు వీరరాఘవులు, ఉదయ్‌కుమార్, మిట్టపల్లి వెంకటరమణారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, నాగేశ్వరరావు, పోలీస్ రెడ్డప్పరెడ్డి, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు వీరాంజనేయులు, వేణుగోపాల్, స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మిట్స్‌లో బ్లాక్ డే



కురబలకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

మదనపల్లె ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్, మదనపల్లె నందు నేషనల్ క్యాడెట్స్ కార్ప్స్ (ఎన్.సి.సి.) వారు "బ్లాక్ డే" ను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల పి.జి వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కల్పనా మాట్లాడుతూ మన దేశంలో భారతీయ సైనికులపై జరిగిన పుల్వామా దాడికి నిరసనగా ఈ బ్లాక్ డేను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2019 ఫిబ్రవరి 14న జమ్ము శ్రీనగర్ జాతీయ రహదారిలో భారతీయ సైనికులను తీసుకువెళ్తున్న వాహనాల కాన్వాయ్ మీద లేథిపురా (అవంతిపురా సమీపంలో)లో కారుతో ఆత్మాహుతి బాంబు దాడి జరిగింది. ఈ దాడి కారణంగా 40 మంది సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్) సైనికులు, ఒక ఉగ్రవాది మరణించారు. ఈ దాడులకు నిరసనగా భారత ప్రభుత్వం పుల్వామా దాడిలో చిరస్మరణీయులైన భారతీయ సైనికుల ఆత్మశాంతి కోసం ఈ బ్లాక్ డే ను నిర్వహిస్తూనట్లు గా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు మరియు ఎన్.సి.సి. క్యాడెట్స్ సైనికుల ఆత్మశాంతి కోసం 2 నిమిషాలపాటు మోనం మరియు క్రొవతుల ప్రదర్శన చేసినారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి. లెఫ్ట్ నెంట్ డాక్టర్ నవీన్ కుమార్, శరవనముత్తు, అధ్యాపకులు, ఎన్.సి.సి. క్యాడెట్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో వర్క్ షాప్



కురబలకోట, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త

అంగల్లు సమీపంలోని విశ్వం ఇంజనీరింగ్ కళాశాలలో, సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "స్ట్రక్చరల్ అనాలిసిస్, క్రియేషన్ మరియు డిజైన్" అనే అంశంపై స్టాడ్ ప్రోగ్రామింగ్ ఉపయోగిస్తూ 13022025 మరియు 1402 2025 న రెండు రోజుల ప్రత్యేక వర్క్ షాప్ నిర్వహించి నట్టు కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి తెలిపారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా ఐ. క్యూ.ఎస్‌కు చెందిన ఇండస్ట్రీ ట్రైనర్ బి.రాము విచ్చేసారు. నిర్మాణ ఇంజనీరింగ్ లో స్టాడ్ ప్రోగ్రామింగ్ వినియోగంపై లోతైన అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుంది అని. స్టాడ్ అనేది ఆధునిక నిర్మాణ ప్రణాళిక మరియు విశ్లేషణ కోసం ప్రపంచవ్యాప్తంగా విస్తృతంగా ఉపయోగించే సాఫ్ట్‌వేర్ అని ముఖ్య అతిథిగా విచ్చేసిన బి రాము తెలిపారు, ఈ వర్క్‌షాప్‌లో సివిల్ హెచ్ఓడి డా. ఎస్.రిహానా మరియు కోఆర్డినేటర్ నితిన్ కీర్తి, విద్యార్థులకు హ్యాండ్స్ ఆన్ ట్రైనింగ్ అందించారు. ప్రాక్టికల్ సెషన్ల ద్వారా విద్యార్థులకు నిర్మాణ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు అవసరమైన మోలిక సూత్రాలు, సాఫ్ట్‌వేర్ టెక్నిక్స్ నేర్పించారు. విశ్వం ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి మాట్లాడుతూ, "ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమం లో ఐ. క్యూ. ఎస్ నుంచి బి. రాము, కళాశాల ప్రిన్సిపాల్ డా. డి. రమణా రెడ్డి, డీన్ అఫ్ స్టూడెంట్ అఫైర్స్ డా. ఎల్ తిమ్మయ్య, సివిల్ హెచ్ఓడి డా. ఎస్. రిహానా అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ఉత్తమ పురస్కారాలు ప్రధానం



పీలేరు, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

పీలేరు ఆర్టీసీ డిపోకు చెందిన ముగ్గురు ఉద్యోగులు ఉత్తమ డ్రైవర్లుగా ఎంపికై పురస్కారాలను అందుకున్నట్లు డిపో మేనేజర్ పి. నిర్మల తెలిపారు. అన్నమయ్య జిల్లా, రాయచోటిలో 36వ రహదారి భద్రత మాసోత్సవాల ముగింపు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని ఆర్టీసీ డిపోల్లో ప్రమాద రహిత డ్రైవర్లుగా ఎంపికైన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. అదే విధంగా ప్రజా రవాణా సంస్థలో గత 29 ఏళ్లుగా డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తూ ఎలాంటి రోడ్డు ప్రమాదాలకు కారణంకాని పీలేరు డిపోకు చెందిన ఇ. గోవిందు, పిసి రెడ్డి, టి. ధనరాజ్ లు పురస్కారాలు అందుకున్నట్లు చెప్పారు. వీరు కడప ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, జిల్లా డిపిటిఓ గోపాల్ రెడ్డి, రాయచోటి సిఐ విశ్వనాథరెడ్డి ఎంవిఐ సుబ్బరాయుడు చేతుల మీదుగా బహుమతులను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఆర్టీసీ డిపో సీఐ సుబ్బమ్మ, ఎంఎఫ్ హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే పనులను పరిశీలించిన జిల్లా జాయింట్ కలెక్టర్



కలకడ ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

మండలంలో జరుగుతున్న రీ సర్వే పనులను అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తనిఖీలు నిర్వహించారు.మండలంలోని కోట గుడి బండ పంచాయతీ చొక్కన్న గారి పల్లి సమీపములో ఉన్న రైతులకు సంబంధించిన భూములను రీ సర్వే నిర్వహించడంపై జాయింట్ కలెక్టర్ శుక్రవారం పరిశీలించి తనిఖీలు చేసినట్లు తహసిల్దార్ ఫణి కుమార్ తెలియజేశారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రీ సర్వే కార్యక్రమంలో ఎలాంటి అవకతవకలకు చోటు ఇవ్వకుండా నిష్పక్షపాతంగా నిస్వార్థంగా తనిఖీలు నిర్వహించి రైతులకు న్యాయం చేయాలని సూచించినట్టు తెలిపారు.వ్యవసాయ భూముల గ్రౌండ్ ట్రూటింగ్ పనులను, తహసీల్దార్ వారిని మరియు పట్టాదారు లను అడిగి తెలుసుకున్నారు. పట్టాదారు లకు ముందస్తు సమాచారం ఇచ్చినట్టు తహసీల్దార్ జాయింట్ కలెక్టర్ కు వివరించినట్లు తెలిపారు అలాగే మండలంలో పిజిఆర్ఎస్, రెవెన్యూ సదస్సుల అర్జీల పురోగతిపై సిబ్బంది తో సమీక్షించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది, వీఆర్వోలు, సర్వేర్లు, రీ సర్వే సిబ్బంది, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

## సీతారాముల విగ్రహ ప్రతిష్ట

సుండుపల్లె, ఫిబ్రవరి14, ప్రభాతవార్త:



మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామపంచాయతీ శ్రీరామ్ నగర్ కాలనీలో శుక్రవారం సీతారాముల విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దినేనికాల్వ మాజీ సర్పంచ్ టిడిపి నాయకుడు టీ. రాజగోపాల్, తిమ్మసముద్రం బిసిటిడిపి నాయకుడు కె. కుళ్లాయప్ప, సుండుపల్లి రెడ్డీ హోటల్ యజమాని ప్రభంజన్ రెడ్డి మరియు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఉదయాన్నే స్వాముల వారిని ప్రత్యేక పూలు, పట్టు వస్త్రాలతో అలంకరించి ప్రత్యేక పూజలు చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## కృష్ణ బోర్డు తరలింపు ఆపాలి

ప్రొద్దుటూరు ఫిబ్రవరి 14 ప్రభాతవార్త



రాష్ట్రంలోని కృష్ణ బోర్డును సీఎం చంద్రబాబు విజయవాడకు తరలించడం ఏంటని ఏపీ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి ఈశ్వరయ్య అన్నారు స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదురుగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇక్కడి రైతులు రైతు సంఘం నాయకులు కెఆర్ఎంబి బోర్డును ఏర్పాటు చేయాలని కోరుతుంటే విజయవాడలో ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు ఉత్తరాన్ని పంపడం దారుణం అన్నారు గత వైసిపి ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి కృష్ణ బోర్డును విశాఖపట్నంలో ఏర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తుంటే వ్యతిరేకించిన చంద్రబాబు విజయవాడకు తరలించే ప్రయత్నం చేయడం సమంజసం కాదన్నారు. గోదావరి జలాలను బనకచర్లకు చేస్తానని మోసం చేయడం ఆపి నిధుల కేటాయింపు పై కసాత్తు చేయాలని ఆయన సూచించారు కడపలో రైతు సంఘం ఆధ్వర్యంలో మహాసభలు నిర్వహించి ప్రభుత్వంపై ఉద్యమానికి సిద్ధమవుతున్నామని కనుక జిల్లా రైతాంగం రైతు కూలీలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ కార్యదర్శి గాలి చం ద్ర ఏరియా కార్యదర్శి పి సుబ్బరాయుడు జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ పట్టణ కార్యదర్శి పీటర్ సహాయ కార్యదర్శి రాహుల్ పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించండి సురక్షితంగా గమ్యం చేరండి



బద్వేలు ఫిబ్రవరి 14, ప్రభాత వార్త :

ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ దరించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని బద్వేలు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శేఖర్ రావు, బద్వేలు అర్బన్ ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. 36వ జాతీయ రహదారి భద్రతా మాసత్సవాలలో భాగంగా హెల్మెట్ పై అవగాహన కల్పిస్తూ శుక్రవారం పట్టణంలోని ప్రధాన రహదారుల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు నిబంధనలు పాటించినట్లయితే ప్రమాదాలను రహదారి ప్రమాదాలను నివారించవచ్చు అన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించి ప్రయాణించడం వల్ల, ప్రమాద సమయంలో ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు అన్నారు. ప్రమాద ఘటనల్లో మృత్యువాత పడ్డవారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.హెల్మెట్ ధారణతో ప్రమాదాల నుండి రక్షణ పొందవచ్చని సూచించారు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నుండి తమను తాముకాపాడుకోవాలన్నారు. ఈ బైక్ ర్యాలీలో డ్రైవింగ్ స్కూల్స్ ఓనర్లు చెన్నయ్య, నాగరాజు, అలీ, హరీష్, లక్ష్మీనారాయణ టువీలర్ షోరూం సిబ్బంది హోంగార్డు వెంకటేశ్వర్లు, ఓబులేసు,బద్వేల్ అర్బన్ రూరల్ పోలీస్ సిబ్బంది మరియు డ్రైవింగ్ స్కూల్స్ యాజమాన్యం, పెట్రోల్ బంక్ సిబ్బంది మరియు వివిధ ద్విచక్ర వాహనాల షోరూం యాజమాన్యం మరియు మెకానిక్స్, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పురవీధుల్లో విహరించిన శ్రీ రంగనాథ స్వామి

పులివెందుల రూరల్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం హనుమంతుల వారు తోడు రాగా.. పులివెందుల పురవీధులలో శ్రీ రంగనాథ స్వామి తన దేవరులైన శ్రీదేవి, భూదేవి అమ్మవారితో కలిసి ఊరేగారు. అంతకు ముందు స్థానిక పూలంగళ్ల సర్కిల్ నందు భక్తుల సందర్శనార్థం హనుమద్ వాహనంపై కొలువుతీరిన శ్రీదేవి భూదేవి సమేతుడైన శ్రీ రంగనాథ స్వామిని నిలిపి ఉంచారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో వచ్చి స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి, ఈవో కొట్టె వెంకటరమణ తదితరులు భక్తులకు అవసరమైన వసతి సదుపాయాలు కల్పించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణరాజ శర్మ పర్యవేక్షణలో శశిధర్ స్వామి, రాజసింహ శర్మ, నాగఫణింద్ర శర్మలు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులను అందుకున్నారు.

## అమరులైన జవాన్‌లకు నివాళులు



మదనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

పుల్వామా ఎదురుదాడిలో అమరులైన జవాన్‌లకు బిజెపి నాయకులు బర్నేపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. శుక్రవారం బెంగుళూరు బస్టాండులో అమరువీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ పార్టీ ఆదేశాల మేరకు అమరులైన వీరులకు నివాళులర్పిస్తున్నామన్నారు. సైనికుల సేవలు, త్యాగం ఇప్పటికి గుర్తిండిపోతున్నాయన్నారు. జమ్మూకాశ్మీర్‌లోని పుల్వామా జిల్లాలో ఉగ్రదాడి జరిగి నేటికి ఐదేళ్ళు పూర్తి అయ్యిందన్నారు. ఆ దాడిలో 40మంది సిఆర్‌పి జవాన్‌లు మరణించడం జరిగిందన్నారు. దేశం ప్రశాంతంగా ఉండాలంటే జైజవాన్, జైకిశాన్ అనే నినాదం నిజం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల క్రిష్ణమూర్తి, క్రిష్ణయ్యవర్మ, పూలనాగరాజు, భువనేశ్వరిసత్యా, శ్రీరాములు, భవాని, ఆర్ఎంపి నాగరాజు, శబరినాథ్, లోకేష్, శ్రీకాంత్, నరేష్‌కుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## వైభవంగా సిటిఎం గంగజాతర



పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే

మదనపల్లె, ఫిబ్రవరి 14 ప్రభాతవార్త :

సిటిఎం నల్లవీర గంగమ్మ జాతర శుక్రవారం రాత్రి వైభవంగా జరిగింది. అమ్మవారిని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యేకి ఘనస్వాగతం పలికారు. సిటిఎం, కొత్తవారిపల్లె, దుబ్బిగానిపల్లె, సిటిఎం క్రాస్‌రోడ్డు గ్రామాలకు చెందిన ప్రజలు పెద్ద ఎత్తున అమ్మవారి జాతరలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఎంపిపి వెలుగు రెడ్డమ్మ చంద్రా, సర్పంచ్ ఆనంద పార్థసారధి, మాజీ సర్పంచ్ పారపట్ల సురేంద్రరెడ్డి, కమిటి సభ్యులు వీరప్రతాప్ ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు వైభవంగా నిర్వహించారు. అదే విధంగా టిడిపి నాయకులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. శనివారం పగలు తిరుణాల జరగనున్నది. ఆదివారం నుంచి సిటిఎం జాతరలో ఎద్దుల పరుష జరగనున్నది. జాతర సందర్భంగా సిటిఎంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సిఐ కళా వెంకటరమణ గట్టి పోలీస్‌బందోబస్తు నిర్వహించారు.

## పెద్దమ్మ తల్లికి కుంకుమార్చన

ప్రొద్దుటూరు అర్బన్, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

మండలంలోని కొత్తపల్లె పంచాయతీ పరిధిలోని అమృత నగర్ లో వున్న మహా మహిమాన్విత శక్తి స్వరూపిని పెద్దమ్మ తల్లి జన్మదిన వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు.

## పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంచేలా విధులు నిర్వర్తించాలి




కడప ఫిబ్రవరి 14: ప్రభాతవార్త

పోలీస్ శాఖ పట్ల ప్రజల్లో విశ్వసనీయత పెంపొందేలా విధులు నిర్వర్తించాలని జిల్లా ఎస్.పి ఈ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక పెన్నార్ పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో నెలవారీ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.ఎ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని ఆదేశించారు. డి.జి.పి ఆదేశాలు క్షేత్రస్థాయి సిబ్బందికి తెలియచేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న కేసులపై నిశితంగా సమీక్ష జరిపి పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. త్వరిత గతిన పరిష్కరించాలన్నారు. గంజాయి రవాణా, విక్రయాలపై దాడులు చేయాలని ఆదేశించారు. మట్కా, క్రికెట్ బెట్టింగ్, జూదం జిల్లాలో ఎక్కడా జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గతంలో అసాంఘిక కార్యకలాపాలు నిర్వహించిన వారి కదలికలపై నిఘా ఉంచాలన్నారు. మరోసారి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడకుండా హెచ్చరించాలని సూచించారు. చైన్ స్నాచింగ్ లు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని, గతంలో చైన్ స్నాచింగ్ కు పాల్పడిన నేరస్థులపై నిఘా ఉంచాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి అత్యధిక ప్రాధాన్యతతో ఆచూకీ కనుగొని వారి కుటుంబ సభ్యుల చెంతకు చేర్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) శ్రీ కె.ప్రకాష్ బాబు, జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐలు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట



వేంపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

రాష్ట్రంలోని టిడిపి కూటమి ప్రభుత్వం అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నట్లు ఆ పార్టీ మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానం తారు రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అలాగే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాపాఘ్ని నది ఒడ్డున వెలసిన శ్రీవృషభాచలేశ్వర స్వామి దేవస్థానానికి వెళ్లేందుకు తారురోడ్డు నిర్మాణం కోసం ఈఏప్ గ్రాంట్ కింద రూ.కోటి 19 లక్షల మేర నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. వేగవంతంగా పనులను పూర్తి చేసి, దేవస్థానానికి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఆగిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ డీఈ సుధాకర్ రెడ్డి, ఏఈ శ్రీనివాసులు, ఆలయ ఈవో విశ్వనాథరెడ్డి, కన్వీనర్ రామమునిరెడ్డి, సీనియర్ నేతలు మహమ్మద్ షబ్బీర్, వెంకట్రామిరెడ్డి, జగన్నాథరెడ్డి, పివి రమణ, ఎద్దుల కొండ్రాయుడు, యువనేత రజనీకాంత్ రెడ్డి, నాయకులు బాలకృష్ణారెడ్డి, వేమా కుమార్, మడక శ్రీను, షరీఫ్, బిజెపి నాయకురాలు సుష్మా, అర్చకులు హరిప్రవీణ్, శేషగిరిరావు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూల్వామా అమర వీరులకు నివాళులు

వేంపల్లి, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త :

పూల్వామా అమర వీరులకు ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీ విద్యార్థులు రక్తదానం చేసి ఘన నివాళులర్పించారు. అమర వీరుల త్యాగాలకు గుర్తుగా శుక్రవారం ట్రిపుల్ ఐటీ ప్రాంగణంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ దీప్తి ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరాన్ని ట్రిపుల్ ఐటీ పరిపాలన అధికారి డాక్టర్ రవికుమార్, డాక్టర్ దీప్తి, డాక్టర్ ప్రభాకర్ రెడ్డి, రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ భార్గవ్ లు ప్రారంభించారు. దాదాపు 105 మంది విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, ఎన్ఎస్ఎస్ అధికారులు అనీల్ కుమార్ రెడ్డి, అపర్ణ, తిరుపతిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, అమృత హస్తం అధ్యక్షుడు రాజు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## తాగునీటి సమస్య పరిష్కరించండి

సిద్దవటం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:



మండలంలోని మమ్ముడి గుంటపల్లి దళితవాడలో గత కొన్ని రోజులుగా పబ్లిక్ ట్యాప్ కనెక్షన్లకు మరియు గ్రామ పంచాయతీ బోర్లకు తాగునీరు రాక సుమారు 2 కి.మీ నడుచుకుంటూ ఆ ప్రాంత మహిళలు పంట పొలాల నుంచి తాగునీరు తెచ్చుకుంటున్నారు. ఈ సందర్భంగా ఆ ప్రాంత మహిళలు శుక్రవారం మాట్లాడుతూ దళితవాడలో 70 గృహాలకు తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్న సమస్య పరిష్కారం చేయలేదని పొలాల నుంచి మంచినీరు తెచ్చుకుంటున్నామని దళిత వాడలో ఉన్న మంచినీటి బోరు పని చేయడం లేదని తాగునీటి సమస్య పరిష్కారం చేయాలని మహిళలు కోరారు. మంచినీటి సమస్యపై మండల విస్తరణాధికారి మొహతాజ్ యాస్మిన్‌ను వివరణ కోరగా ముమ్మడి గుంటపల్లె దళితవాడలో ఉన్న మంచినీటి బోరు కొద్దిగా సమస్య ఏర్పడిందని మరమ్మతులు రెండు రోజుల్లో పూర్తి చేసి తాగునీటి సరఫరా అందిస్తామన్నారు.

## ఉపాధి హామీ పనులు, గోకులం షెడ్లు తనిఖీ

సిద్దవటం, ఫిబ్రవరి 14, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పనులు చేపట్టే కూలీలు వేకువ జామునే పనులకు రావాలని కూలీలకు ఉపాధి హామీ పీడీ ఆదిశేషారెడ్డి తెలిపారు. మండలంలోని మూలపల్లె, టక్కోలి, మూలపల్లె గ్రామాల్లో ఉపాధి హామీ పనుల్లో భాగంగా కూలీలు చేపడుతున్న చెక్‌డ్యాం, పూడిక పనులు చెరువు ఫిష్ పాండ్ పనులను ఉపాధి హామీ పీడీ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేపట్టి పనులు చేపడుతున్న కూలీలు వేకువజామునే పనులు కల్పించిన ప్రదేశాల్లో 4 గంటలు పనులు చేయాలని ప్రతి ఉపాధి హామీ కూలీకి రూ.300 వేతం పడే విధంగా పనులు నిర్దేశించిన ప్రదేశాల్లో కొలతల ప్రకారం పూడిక పనులు బావి పనులు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. అనంతరం 2024-25 కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో మంజూరైన పాడి రైతుల గోకుల షెడ్ల నిర్మాణాలను పరిశీలించి వివరాలు సేకరించారు. సంటిగారిపల్లె గ్రామంలో హార్టికల్చర్ ద్వారా రైతు సుదాకర్‌రెడ్డి సాగు చేసిన నిమ్మ తోటను పరిశీలించి వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ సోమశేఖర్‌రెడ్డి, ఏపీవో నరసింహులు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు రాజంపేటలో సంపర్క్‌క్రాంతి ఎక్స్‌ప్రెస్‌కు స్టాపింగ్

(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)

సుదీర్ఘకాలం నుంచి స్థానిక ప్రయాణికులు ఎదురుచూస్తున్న సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ రైలుకు రా జంపేట రైల్వే కేంద్రంలో స్టాపింగ్ వసటి కల్పిస్తూ రైల్వే శాఖ నిర్ణయం తీసుకుంది. రాజంపేట పార్ల మెంట్ బిజెపి జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఈ రైలు స్టాపింగ్ వసతి కోసం తీవ్రంగా కృషి చేయడం జరిగింది. గురువారం సాయి లోకేష్ రాజంపేటలో సంపర్క్ క్రాంతి ఎక్స్ ప్రెస్ రైలుకు స్టాపింగ్ వసతి కల్పిస్తూ రైల్వే శాఖ తీసుకున్న ఉత్తరవుల కాపీని సాయి లోకేష్ తన కార్యాలయంలో విడుదల చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియోజకవర్గం ప్రజలకు రైల్వే శాఖ తరపున తీపి కబురు లభించడం సంతోషమన్నారు. రాజంపేట రైల్వే స్టేషన్ నందు సంపర్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ స్టాపేజ్ కి రైల్వే బోర్డు తగు ఉత్తర్వులు జారీ చేసేందుకు రాష్ట్ర బి జె పి అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి సహకారంతో రైల్వే శాఖ మంత్రి అశ్విని కుమార్ వైష్ణవ్ ద్వారా రాజంపేట రైల్వే స్టేషన్ నందు సంపర్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ స్టాపింగ్కుకు కృషి చేసినట్టు వివరించారు. రైల్వే మంత్రి వైష్ణవ్ రాజంపేట ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు స్థాపింగ్ వసతి కల్పిస్తూ నిర్ణయం తీసుకోవడం పట్ల సాయి లోకేష్ రైల్వే శాఖ మంత్రి వైష్ణవ్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. రైల్వే మంత్రి ఆదేశాల మేరకు రైల్వే బోర్డు రాజంపేట రైల్వే స్టేషన్ నందు సంపర్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ నిలుపుదల కొరకు రైల్వే బోర్డు తగు ఉత్త ర్వులు జారీ చేసిందని, త్వరలో తేదీని నిర్ణయించమని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్కు ఉత్తర్వులు జారీ చేయడమైనదన్నారు. రాజంపేట వాసుల చిరకాల కోరిక అయినటువంటి సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ ట్రైన్ నిలుపుదలకు కృషి చేసినటువంటి రైల్వే శాఖ మాత్యులు అశ్విని వైష్ణ కుమార్ కి,రాష్ట్ర బి జె పి అధ్యక్షురాలు పురందేశ్వరికి భారతీయ జనతా పార్టీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి లోకేష్ ఈ ప్రాంత ప్రజల తరపున హర్షం అభినందనలు తెలియజేసారు. అలాగే సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ రైలుకు రాజంపేట రైల్వే స్టేషన్‌లో స్థాపింగ్ వసతి కోసం కృషి చేసిన సాయి లోకేష్ కు కూడా ఈ ప్రాంత ప్రయాణికులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నారు. గతంలో కూడా రాజంపేట రైల్వే స్టేషన్ లో సమస్యల పరిష్కారానికి, పలు రైళ్లకు స్టాపింగ్ వసతి కల్పించే విషయంలో సాయి లోకేష్ ప్రత్యేకంగా కృషి చేయడం జరిగింది.

## ఈ నెల 19న వైభవంగా సీతారామాంజనేయస్వామి వార్షికోత్సవం

: 12వ వార్షికోత్సవానికి ముస్తాబు అవుతున్న ఆంజనేయస్వామి ఆలయం



బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 14 (ప్రభాతవార్త):

పట్టణంలోని రాజుగారివీధిలో వెలసిన శ్రీ సీతారామాంజనేయస్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవ వేడుకలను ఈ నెల 19వతేది బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు అనిల్ ప్రింటర్స్ అండ్ గ్రాఫిక్స్ పూనిపర్తి అనిల్‌కుమార్‌రాజు, పలువురు కమిటి సభ్యులు తెలిపారు. శ్రీ సీతారామాంజనేయస్వామి వార్షికోత్సవంలో భాగంగా బుదవారం ఉదయం 7 గంటలకు వేదపండితులు ఒరుగంటి సీతారామశాస్త్రి ఆధ్వర్యంలో గణపతి పూజ, అభిషేకం, కుంకుమార్చన ప్రత్యేక హోమాలతో పాటు ఉదయం 11 గంటలకు అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం కన్నుల పండువగా నిర్వహించడం జరుగుతుందని అనంతరం స్వామివారి గ్రామోత్సవం వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు . కావున బద్వేలు ప్రాంత ప్రజలు స్వామివారి వార్షికోత్సవంలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామి వారి కృపకు పాత్రులు కావాలన్నారు.

### వైభవంగా సీతారాముల కళ్యాణం:

శ్రీ సీతారామాంజనేయ స్వామి దేవస్థానం 12వ వార్షికోత్సవం సందర్భంగా 19 వ తేది బుధవారం ఉదయం 11 గంటల నుంచి వేద పండితుల మంత్రోచ్ఛరణాల మధ్య, ప్రత్యేక బ్యాండు మేళతాలాల మధ్య వైభవంగా శ్రీ సీతారామస్వాముల కళ్యాణ మహోత్సవం నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి కళ్యాణ మహోత్సవంలో యావత్తు భక్తాదులు విరివిగా పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవం కనులారా తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కాగలరు. అనంతరం అన్న ప్రసాద కార్యక్రమం ఉంటుందన్నారు.

**పూనిపర్తి అనిల్‌కుమార్‌రాజు, ఆలయ నిర్వాహకులు , బద్వేలు**

## బ్రహ్మోత్సవాల కరపత్రాల విడుదల

చాపాడు. ఫిబ్రవరి 14. ప్రభాతవార్త.

శైవ క్షేత్రాలలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం ఆవరణంనందు శుక్రవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆలయ నూతన కార్యనిర్వాహణాధికారి శ్రీనివాసులతోపాటు, ఉత్సవ కమిటీ నిర్వాహకులు పెరుగు వీరనారాయణ యాదవ్, లు ఆవిష్కరించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులకు జరగకుండా ఏర్పాట్లు చేపడుతున్నట్లువారు తెలిపారు. శుక్రవారం బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులకు కమిటీ సభ్యులు, అర్చకులు, ఆహ్వానం పలికారు. ఈ కార్యక్రమంలో గోసుల వీరారెడ్డి అర్చకులు భరత్, గోవిందు, తదితరులు పాల్గొన్నారు.





అన్నమయ్య జిల్లా
బి.కొత్తకోట,
పి.టిఎం.,
వీరవల్లి.

కడప జిల్లా
కలసపాడు,
YVU,
పోరుమామిళ్ల,
ప్రొద్దుటూరు క్రైమ్,
కడప కలెక్టరేట్

మీ పూర్తి బయోడేటాతో
15వ తేది శనివారం క్రింది చిరునామాలో సంప్రదించగలరు

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.
సెల్ నెం. 9848787289, 8919566086